# కివ్వాక గ్రామంలో కుటుంబ ఆర్థిక వివాదం మధ్యవర్తిపై ఆరోపణలు, ఖండించిన గ్రామ పెద్ద

ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం కివ్వాక గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్లు బండి నాగలక్ష్మి దంపతులు గత నాలుగు సంవత్సరాలుగా కుటుంబ కలహాల కారణంగా విడిగా నివసిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కింద వచ్చిన పరిహార మొత్తంపై వివాదం తలెత్తినట్లు సమాచారం.

బండి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద రూ.6,36,000 తమ ఖాతాలో జమ అయ్యాయని, అందులో భాగంగా భార్య ఒత్తిడి చేయడంతో రూ.2 లక్షలు ఆమెకు ఇచ్చినట్లు తెలిపారు. ఇల్లు నిర్మాణం అనంతరం మిగిలిన సుమారు రూ.3 లక్షలను ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఉంచాలని భావించినట్లు ఆయన చెప్పారు.అయితే



ఈ విషయంలో బండి నాగలక్ష్మి తరచూ ఇబ్బందులు కలిగించడంతో, గ్రామ పెద్దల సమక్షంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముప్పాల సాంబశివరావు (శివయ్య) వద్ద మొత్తం కుటుంబం అంగీకారంతో ఆ మొత్తాన్ని భద్రపరచాలని నిర్ణయించుకున్నామని బండి వెంకటేశ్వర్లు, ఆయన తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా బండి నాగలక్ష్మి కూడా గ్రామ పెద్దల సమక్షంలో అంగీకరించినట్లు వారు పేర్కొన్నారు.కొంతకాలం తరువాత



బండి నాగలక్ష్మి తిరిగి వచ్చి రూ.3 లక్షలు ఇవ్వాలని కోరినట్లు, అయితే కుటుంబ సభ్యులు అందరూ కలిసి వస్తే డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ముప్పాల సాంబశివరావు తెలిపినట్లు సమాచారం. ఆ విధంగా కుటుంబం మొత్తం రాకపోవడంతో ఆ మొత్తం అప్పట్లో ఇవ్వలేదని ఆయన వాదన.ఈ నేపథ్యంలో తనపై కేసులు పెట్టి, లేనిపోని ఆరోపణలు చేస్తూ మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని బండి వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. “ఆ మూడు లక్షలు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదేమో” అని వారు పేర్కొన్నారు.ఇదే విషయంపై ముప్పాల సాంబశివరావు (శివయ్య) విలేకరుల సమక్షంలో స్పందిస్తూ,“నేను ఎప్పుడూ ఎవరికైనా న్యాయం చేయాలనే ఆలోచనతోనే పనిచేశాను. గ్రామ పెద్దగా అందరికీ సేవ చేశాను. కానీ నాపై ఈ విధంగా అసత్య ఆరోపణలు చేసి, మాటలతో అవమానించడం చాలా అన్యాయం” అంటూ వచ్చిన ఆరోపణలను ఖండించారు.ఈ ఘటన ప్రస్తుతం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. నిజానిజాలు సంబంధిత పక్షాల మధ్య చర్చలు లేదా చట్టపరమైన విచారణ ద్వారా తేలాల్సి ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది

**- ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలి**
**- జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్ పిలుపు**

**గాయత్రి వార్తలు:**
కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్పుతో పాటు బిల్లులో చేసిన మార్పులు ప్రజా వ్యతిరేకమని జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ఈ మార్పులు గ్రామీణ పేదల హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక యువత, పేదలు గ్రామాలను విడిచి పట్టణ బస్తీలకు వలసలు వెళ్లే



పరిస్థితులు గతంలో ఏర్పడ్డాయని ఆయన గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులను అరికట్టాలనే ఉద్దేశంతో యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ పథకం గ్రామీణ పేదలకు వజ్రంలాంటి సంక్షేమ పథకమై నిలిచిందని చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ దేశ నిర్మాణం, అభివృద్ధిలో అనేక మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందని సాయిలి ప్రభాకర్ తెలిపారు. అయితే బీజేపీ ప్రభుత్వం గాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీల పేర్లు, వారసత్వాన్ని చెరిపివేయాలనే దురుద్దేశంతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని, ప్రజల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ శ్రేణులన్నీ ఐక్యంగా ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# జీవిత సమస్యలకు పరిష్కారం భగవద్గీతే మునికృష్ణారెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**
పిల్లలు, పెద్దలు, తెలుగు తెలిసిన ప్రతి ఒక్కరూ సులభంగా చదివి అర్థం చేసుకునే విధంగా భగవంతుని ముఖ పద్మముల నుంచి వెలువడిన దివ్య గ్రంథమైన భగవద్గీతను సిద్ధం చేసినట్లు శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా వచనరూపంలో, బొమ్మలతో కూడిన భగవద్గీతను హైందవి వారి సౌజన్యంతో తెలుగులో



ముద్రించటం జరిగిందన్నారు. విద్యార్థి దశ నుంచే భగవద్గీతను చదవాలి, ఆచరించాలనే ఉద్దేశంతోనే ఈ ప్రయత్నం చేపట్టినట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో గీతా పారాయణం, ప్రతి ఇంటిలో గీతా గ్రంథం, ప్రతి ఒక్కరికీ గీతా జ్ఞానం అనే లక్ష్యంతో శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తోందన్నారు. కొత్త జీవితాన్ని ప్రారంభించాలనుకునే వారికి, తమ భవిష్యత్తు గురించి కలలు కనే వారికి, నిర్ణయించుకున్న లక్ష్యాన్ని సాధించాలనుకునే వారికి, నిజమైన సుఖం అంటే ఏమిటో తెలుసుకొని ఆనందించాలనుకునే ప్రతి ఒక్కరికీ భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మానవుని పుట్టుక మరణానికి గల కారణాలు తెలుసుకోవాలనుకునే వారికి, జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు భగవద్గీత చదవడం ప్రారంభిస్తే తప్పకుండా సమాధానం లభిస్తుందని తెలిపారు. తాను ప్రారంభించిన గీతా జ్ఞాన ప్రచార యజ్ఞానికి ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి సహకరించాలని కోరుతూ, అందరికీ పాదాభివందనాలు తెలియజేశారు.

# ముక్కోటి దేవుడి దర్శనం.. భక్తుడి మొక్కల పంపిణీ




**గాయత్రి వార్తలు:**
ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని సంతరించుకొని అందోల్ మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.అందోల్ గ్రామంలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాథ స్వామి దేవాలయంలో స్వామివారి దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు దర్శనానికై క్యూ లైన్ లో వేచి ఉన్నారు.



దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అక్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఆరేటి అరుణ-సుదర్శన్ రెడ్డి, ఆరేటి స్వప్న-సురేందర్ రెడ్డి దంపతులు తులసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంట తులసి మొక్క ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తులసి మొక్క సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపమని అనేకమైనటువంటి ఔషధ గుణాలను కలిగి ఉందని ప్రతి ఇంటా తులసి మొక్క నాటాడం ద్వారా అష్టైశ్వర్యాలు పొంది ఆరోగ్యంతో జీవిస్తారనే సదుద్దేశంతో తులసి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు.

# యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ 2026 క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**
స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) శ్రీకాళహస్తి డివిజన్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమానికి జిల్లా కోశాధికారి మోహన్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం జారీ చేసే జీవోలను సేకరించి పుస్తక రూపంలో ఉపాధ్యాయులకు అందించడం జరుగుతుందని చెప్పారు. దీని ద్వారా ఉపాధ్యాయులు తమ హక్కులు, విధులపై స్పష్టమైన అవగాహన పొందగలుగుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ వెంకట కృష్ణయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, జిల్లా కార్యదర్శులు హేమాంబరధరరావు, విజయశ్రీ, ఆడిట్ కమిటీ సభ్యులు శివకుమార్, దీపిక, గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 30, గాయత్రి వార్తలు:ద రిపోర్టర్ : రంజిత్**
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని ఎం.ఎం.వాడా పరిధిలో ఉన్న రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు గాదిపాకుల గోపీనాథ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి పవిత్ర పర్వదినం సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు. అలాగే శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ఎల్లవేళలా సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో జి. మధు బాబు, కార్తీక్, ఇర్ల లోకేష్, ఇర్ల చంటి, ప్రభాకర్ తదితరులు పాల్గొని పూజల్లో పాల్గొన్నారు.

# పవన్ రాయల్ జన్మదిన వేడుకలు

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సమక్షంలో**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, డిసెంబర్ 30: రిపోర్టర్ : మునిరత్నం**
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం వద్ద పవన్ రాయల్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్ తోపాటు రవి రాయల్, బిజెపి పట్టణ అధ్యక్షులు భరత్ నాయుడు, వినోద్ రాయల్, చందు రాయల్, బాబి యాదవ్, నాని, కుమార్, తులసి, శీను, వినయ్



కుమార్, సదన్ కుమార్, రాజ్ మన రెడ్డి, యుగంధర్... మరియు కుటుంబ సభ్యులు తోటి స్నేహితులు అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో నివసిస్తున్న మాజీ డిసిసిబి చైర్మన్, సీనియర్ రాజకీయవేత్త శ్రీ కరాటం రాంబాబు గారి పుట్టినరోజు వేడుకల్లో పోలవరం శాసనసభ్యులు



శ్రీ చిర్రి బాలరాజు గారు తన సతీమణితో కలిసి పాల్గొని, రాంబాబు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా కరాటం రాంబాబు గారు రాజకీయ జీవితంలో ఎన్నో విలువైన సేవలు అందించారని, వారి అనుభవం నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయుష్షు, ఆరోగ్యం, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు.

**గాయత్రి వార్తలు:**
ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం దోర్నాల %ూా% పరిధిలో అక్రమ బెల్ట్ షాపులపై ఎస్సై వెంకట రమణయ్యలి తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి నుండి 1 ఫుల్ బాటిల్, 19 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై వెంకట రమణయ్య తెలిపారు....



# జిల్లా ప్రజలు మరియు పోలీసు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.

**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక, అనుచిత, అనుమతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ**

**గాయత్రి వార్తలు:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక, అనుచిత, అనుమతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ , హెచ్చరించారు. నూతన సంవత్సర సంబరాల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంచనీయ ఘటనలు జగరకుండా పోలీస్ అధికారులు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి ఆదేశాలు జారీ చేశారు.న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొనుటకు కేక్ కట్టింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, డీజే సంగీతం,రోడ్డు కూడళ్ళలో గుమిగూడటం, బహిరంగంగా పార్టీలు, నృత్యాలు తదితర నూతన సంవత్సర వేడుకలను బహిరంగ ప్రదేశములలో నిర్వహించరాదు. పెద్ద పెద్ద ధ్వనులతో లోడ్ స్పీకర్లు/డీజే లు పెట్టి ప్రజాశాంతికి, ప్రజా క్రమానికి భంగం కల్గించరాదు. బహిరంగ ప్రదేశాల్లో టపాకాయలు కాల్చడం మరియు ఏ విధమైన ప్రదర్శనలు నిర్వహించడం అనుమతి లేదు. హాస్పిటల్స్, వృద్ధాశ్రయాలు మరియు ఇతర సున్నితమైన ప్రాంతాల్లో పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు డీజేలు పెట్టరాదు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, బైక్, కార్ రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సంబరాల పేరుతో రౌడీయిజం చేసినా, దురుసుగా ప్రవర్తించినా, బహిరంగ ప్రదేశాల్లో జన నివాస/సంచార ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం మత్తులో డ్రైవ్ చేసినా, ప్రజా రవాణాకు అడ్డంకులు సృష్టించేలా వాహనాలు నడపినా ఉపేక్షించేది లేదన్నారు. వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు, దబాలు మరియు ఇతర అవుట్ లెట్లు, వ్యాపార సముదాయాలను నిర్దేశిత సమయాల్లో మూసివేయాలి లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవు. ఒంగోలు పట్టణంలో బైక్ రేసింగ్ మరియు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రాత్రి 10.00 గంటల తర్వాత కర్నూల్ రోడ్ బైపాస్ ఫ్లైఓవర్‌ను మూసివేస్తారు.జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ %ఞూ% ల పర్యవేక్షణలో అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో డిసెంబర్ 31వ తేది సాయంత్రం నుండి అన్ని ముఖ్య కూడళ్ళలో పోలీస్ పికెట్స్ 136, మొబైల్ పార్టీలు : 56,డ్రంక్ అండ్ డ్రైవ్ / ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు : 30, నైట్ గస్తీ బృందాలను వుంచి నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసేలా నిరంతర పోలీసు నిఘా ఉంటుందన్నారు. ఒంగోలు పట్టణంతో పాటు జిల్లాలోని ఇతర ముఖ్య పట్టణాలు మరియు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను. క్రమబద్ధీకరించనున్నారు. ఒంగోలు పట్టణంలోని కొప్పోలు రోడ్, మంగమూరు రోడ్ మరియు పేర్నమిట్ట రోడ్‌లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయబడతాయి. అనవసర సంచారాన్ని నివారించేందుకు డ్రోన్ పర్యవేక్షణతో పాటు పెట్రోలింగ్ నిర్వహించనున్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలను పర్యవేక్షించేందుకు %మీాజణ%లను వినియోగించనున్నారు. కావున ప్రజలు గమనించి స్థానిక పోలీసులకు సహకరించాలని, ఎవరైనా మితిమీరి ప్రజా జీవనానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేసారు.ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో కలసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందుకొని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని జిల్లా ఎస్పీ , ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసారు...



# ముక్కోటి పర్వదినం సందర్భంగా భక్తులకు ప్రసాదం అందజేత పందేటి సాంబశివరావు

**– గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు.**

**గాయత్రి వార్తలు:** ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ తో పాటుగా లక్ష వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షులు, సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు తెలిపారు. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తజన సందడి వెల్లివిరిసింది. ఈ పవిత్ర దినాన స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వారం దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఉత్తర ద్వారం వద్ద గంగా భగీరథ సంక్షేమ సంఘం, గంగా భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాలమైన భక్తజన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులు, చైర్మన్ పందేటి సాంబశివరావు నేతృత్వంలో భక్తులకు ప్రసాదాల పంపిణీతో పాటు తాగునీటి ఏర్పాట్లు చేశారు.ఈ సేవా కార్యక్రమంలో భాగంగా లక్ష వాటర్ ప్యాకెట్లు సిద్ధం చేయగా, సుమారు 20 వేల మంది భక్తులకు నాలుగు రకాల ప్రసాదాలు ఎ పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం, రవ్వ కేసరి లను సాంబశివరావు స్వయంగా భక్తులకు ఆయన చేతుల మీదుగా ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా నిరంతరంగా భక్తజన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముక్కోటి పర్వదినానికే పరిమితం కాకుండా, మహాశివరాత్రి, మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తిరుణాల సమయంలోనూ భక్తులకు ప్రసాదాలు, తాగునీరు అందిస్తూ సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల అమావాస్య రోజున శివాలయం మెట్ల మార్గం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుతున్నామని పేర్కొన్నారు. భక్తుల సహకారం, సంఘ సభ్యుల అంకితభావంతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని పందేటి సాంబశివరావు స్పష్టం చేశారు. ముక్కోటి పర్వదినం హిందువులకు అత్యంత పవిత్రమైనదని, ఈ రోజున ఉత్తర ద్వారం దర్శనం చేయడం ద్వారా మోక్ష ప్రాప్తి కలుగుతుందనే గాఢమైన విశ్వాసం ఉందన్నారు. భక్తుల సేవే లక్ష్యంగా గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, సేవా ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. భక్తులు ఈ సేవా కార్యక్రమాలను హర్షాతిరేకాలతో అభినందిస్తూ, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, గండికోట అచ్చయ్య, పేరుమళ్ళ సుబ్రహ్మణ్యం, కగ్గ శ్రీనివాసరావు, గండికోట రాజారావు, ఆకురాతి నాగేంద్రం, కొదాటి శ్రీనివాసరావు, కల్వకొల్లు గోపి బాబు, దుంపల సోములు, ముద్రబోయిన సుబ్బారావు, గండికోట దుర్గారావు, రెడ్డి వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, ముద్రబోయిన శ్రీనివాసరావు, కటారి విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి... ఉన్నత చదువులకు కీలకం

**గాయత్రి వార్తలు:** భవిష్యత్తులో ఉన్నత చదువులకు పదవ తరగతి కీలకమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా విద్యార్థులకు సూచించారు.

మంగళవారం స్థానిక ఏ.టి అగ్రహారంలోని ఎస్.కే.బి.ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థుల తరగతుల గదులకు కలెక్టర్ వెళ్లి విద్యా బోధనను, రానున్న పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధత వివరాలను తెలుసుకున్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, సీఎలు, ఆర్మీ అధికారులుగా ఎంత మంది అవ్వాలనుకుంటున్నారని విద్యార్థులను ప్రశ్నించి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతిలో సాధించిన మార్కులు భవిష్యత్తులో ఉన్నత చదువులకు, ఉపాధి అవకాశాలకు కీలకమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు శ్రద్ధగా చదువుకొని రానున్న పదవతరగతి పరీక్షలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించాలని, నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రభుత్వం రానున్న పదవ తరగతి పరీక్షలకు నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం చదువుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించామని సమస్యలు ఏమైనా ఉంటే వారి దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అసెస్మెంట్ పరీక్షలు బుక్లెట్లో కాకుండా మాక్ టెస్ట్ పరీక్షలు ప్రత్యేకంగా నిర్వహించాలని, లెక్కలు, బయాలజీ సైన్సు, హిందీ తరగతులు అదనంగా నిర్వహించాలని, సాయంత్రం స్టడీ అవర్స్ లో



అల్పాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. వీటిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ విద్యార్థులు తెలిపిన విధంగా మాక్ టెస్ట్ పరీక్షలు ప్రత్యేకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అవసరమైన సబ్జెక్టులకు అదనంగా తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా మాట్లాడి వారికి అవసరమైన సబ్జెక్టులలో అదనపు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో అల్పాహారం అందిస్తామని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా. సలీం భాష, ఎంఈఓ ఖుద్దూస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలకలం రేపిన బ్లాస్టింగ్స్

**గాయత్రి వార్తలు:** ఫిరంగిపురం మండలం గొల్లపాలెంలో వారి బ్లాస్టింగ్ కలకలం రేపాయి. గత వారం రోజులుగా చేపట్టిన భారీ పేలుళ్లకు రాళ్లు ఎగిసి నివాసలపై పడ్డాయి. సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వారి దాటికి ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బతుకుతున్నామని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం కు వినతిపత్రం అందజేశారు.



# పురవీధుల్లో అమరేశ్వరుని ఊరేగింపు

**గాయత్రి వార్తలు:**



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పంచరామ క్షేత్రమైన అమరావతిలో శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను వైభవంగా ఊరేగించారు. ఆలయం నుంచి చార్మినార్ సెంటర్ వరకు సన్నాయి మేళాలు, వేదమంత్రాల మధ్య స్వామివారి పల్లకి సేవ కనువిందుగా సాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోగా, వేద పండితులు భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.


# పురవీధుల్లో అమరేశ్వరుని ఊరేగింపు

**గాయత్రి వార్తలు:**





ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పంచరామ క్షేత్రమైన అమరావతిలో శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను వైభవంగా ఊరేగించారు. ఆలయం నుంచి చార్మినార్ సెంటర్ వరకు సన్నాయి మేళాలు, వేదమంత్రాల మధ్య స్వామివారి పల్లకి సేవ కనువిందుగా సాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోగా, వేద పండితులు భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.


# శ్రీ సరస్వతి శిశువు విద్యా మందిర్ ను సందర్శించిన డాక్టర్ శోభా సుధాకర్

**గాయత్రి వార్తలు:** అమెరికాలో ప్రఖ్యాతిగాంచిన: కీ ఎఎశే ఎఎడాక్టర్ పొదిలి సుధాకర్ ధర్మపత్ని డాక్టర్ శోభ సుధాకర్ మంగళవారం అమరావతి లోని శ్రీ సరస్వతీ శిశు విద్యా మందిర్ ను సందర్శించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. నేను నాది అనే భావనతో కాకుండా మనము మన దేశం అనే భావనతో మెలగాలని చిన్నతనం నుండే మంచి నడవడికను నేర్చుకొని పెద్దలపట్ల గౌరవం ప్రదంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు పులిపాటి వెంకట పవన్ కుమార్, వాకా వెంకటేశ్వర్లు, కౌశిక ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వరరావు విద్యార్థినీ విద్యార్థులు ఆచార్యులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని

**గాయత్రి వార్తలు:** నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కృష్ణారావు ఐపీఎస్ అన్నారు.శాంతి, భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. రాబోయే నూతన సంవత్సరం%-%2026 వేడుకలను పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వేడుకల పేరుతో చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.